జగనన్న కాలనీలో విద్యుత్ వెలుగులు

పొదిలి రూరల్: జగనన్న ప్రభుత్వంలో పేదల కళ్లలో సంతోష కాంతులు వెదజల్లుతున్నాయని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. బుధవారం పొదిలి జగనన్న లేఔట్‌లో ఏర్పాటు చేసిన విద్యుద్దీకరణను ఆయన ప్రారంభించారు. ఆ తర్వాత లైట్లు వెలిగేందుకు అన్ని ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద స్విచ్ ఆన్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో పేదవాడి గూడు కోసం కాళ్లరిగేలా తిరిగినా జానెడు స్థలం లభించేది కాదన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో అర్హత కలిగిన పేదవాడికి స్థలం, ఇల్లు, నీరు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. జగనన్న కాలనీలో నిర్మించే ప్రతి ఇంటికి విద్యుత్ సర్వీసు మంజూరు చేశారన్నారు. లబ్ధిదారుల ఇంటికి ఉచితంగానే మీటర్ సౌకర్యం కల్పించారని, ఇందులో మీటరు బోర్డు, సర్వీస్ వైరు, ఎంసీబీ స్విచ్‌లు ఉచితంగా ఇచ్చారని, ఒక్కో ఇంటికి సుమారు రూ.5 వేల వరకు ఖర్చు ప్రభుత్వమే భరిస్తోందని ఎమ్మెల్యే కేపీ వివరించారు. కనిగిరి ఆర్డీఓ కె.సందీప్‌కుమార్, తహసీల్దార్ డి.భాగ్యలక్ష్మి, ఎంపీడీఓ పి.శ్రీకృష్ణ, కమిషనర్ డానియల్ జోసఫ్, హౌసింగ్ డీఈ పవన్‌కుమార్, విద్యుత్ ఈఈలు పాల్గొన్నారు.


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ

ఇంటింటా సంక్షేమ వెలుగులు

ముండ్లమూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఇంటింటా సంక్షేమ వెలుగులు నెలకొన్నాయని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. మండలంలోని పసుపుగల్లు పంచాయతీ పరిధి చింతలపూడిలో మూడో రోజు బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని ఆయన వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అందరం సమన్వయంతో పనిచేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. సుపరిపాలన దీర్ఘకాలం కొనసాగాలంటే వైఎస్సార్ సీపీకి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. గ్రామస్తులు విద్యుత్, భూ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీపీ సుంకర సునీతాబ్రహ్మారెడ్డి, ఎంపీటీసీ తాతపూడి రత్నరాజు, ఏఎంసీ డైరెక్టర్ అన్నపురెడ్డి భిక్షాలురెడ్డి, నాయకులు బిజ్జం సుబ్బారెడ్డి, తేళ్ల ఇంద్రసేనారెడ్డి, ఆడపాల శ్రీనివాసరావు, గూడాల సాంబశివారెడ్డి, అనుమారెడ్డి, కృష్ణారెడ్డి, కుంచాల నాగరాజు, అంబటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు జనమాల నాగేంద్రం, పిచ్చయ్య, ఓగులూరి రామాంజి, వరగాని బాలసుందరావు పాల్గొన్నారు.


యువకుడికి బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్

సమస్యల పరిష్కారానికే గడప..గడపకు!


వృద్ధురాలికి బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ

పొదిలి రూరల్: ప్రజా సమస్యలు గుర్తించి వాటి పరిష్కారం కోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం తీసుకొచ్చారని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. బుధవారం పొదిలి పట్టణం ఒకటో సచివాలయం–1 వార్డు పరిధిలో ఆదాంనగర్, కొత్తపాలెం, బుచ్చన్నపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తొలుత గడప గడపకు వచ్చిన అధికారులు, ప్రజా ప్రతినిధులకు స్థానిక నాయకులకు బాణసంచా కాల్చుతూ, డప్పులతో పూలతో ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. సంక్షేమ పథకాల సక్రమంగా అందుతున్నాయా.. అని అడగ్గా అన్ని పథకాలు అందుతున్నాయని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్కో కుటుంబానికి ఏ మేర లబ్ధి చేకూరిందో వివరించి బుక్‌లెట్ అందజేశారు. 2024 ఎన్నికల్లో 175 సీట్లు గెలపే లక్ష్యంగా పని చేస్తున్నారని, అందుకు ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలన్నారు. కమిషనర్ డానియల్ జోసఫ్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కసిరెడ్డి రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, క్లాస్–1 కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, మాజీ కన్వీనర్ జి.శ్రీనివాసులు, ఏఎంసీ మాజీ చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిలో యువతే కీలకం


ఓటర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సబ్ కలెక్టర్ మాధవన్

మార్కాపురం: సమాజాభివృద్ధిలో యువతే కీలకమని, వారు క్రియాశీలకంగా ఉండాలని సబ్ కలెక్టర్ సేతు మాదవన్ అన్నారు. బుధవారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శ్రీసాధన డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైందన్నారు. ప్రగతిశీల ప్రభుత్వాలు ఎంపిక చేసుకోవాలన్నారు. సమాజంపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. డాక్టర్ మధుసూదన్, కమిషనర్ గిరికుమార్, డీటీ చంద్రశేఖర్, శ్రీధర్‌కుమార్, కరస్పాండెంట్ రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన్ను సన్మానించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించి ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీడీఓ చందన, ఎంఈఓ రాందాస్‌నాయక్ పాల్గొన్నారు.

జార్జి కళాశాలలో..

జాతీయ ఓటరు దినోత్సవాన్ని మంగళవారం డాక్టర్ శ్యామ్యూల్ జార్జి ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఓటు హక్కుపై డీటీ చంద్రశేఖర్ అవగాహన కల్పించారు. ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. డీన్ మస్తానయ్య, ఎన్ఎస్ఎస్ పీఓ డి.పిచ్చయ్య, విజయబాబు, గురవరావు పాల్గొన్నారు.

ఎన్జీవోస్ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న సబ్ కలెక్టర్ మాధవన్

మార్కాపురం టౌన్: ఏపీ ఎన్జీవోస్ క్యాలెండర్‌ను తన కార్యాలయంలో సబ్ కలెక్టర్ సేతు మాదవన్ బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు టి.శ్రీనివాసరావు, వడ్లమాని శ్రీనివాస్, పూర్వపు అధ్యక్ష, కార్యదర్శి బి.శ్రీనివాసశాస్త్రి, ఆర్.నాగేంద్రరెడ్డి, కమిటీ ప్రతినిధులు విజయకుమారి, రమేష్‌రెడ్డి, రవికిరణ్, అంజయ్య, విజయలక్ష్మి, సుబ్బారావు పాల్గొన్నారు.

రథం నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం



విరాళం అందజేస్తున్న ఎమ్మెల్యే

దర్శి: స్థానిక శ్రీ కాశీ అన్నపూర్ణ దేవి సమేత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి ఆలయం పాత శివాలయానికి ఏర్పాటు చేస్తున్న రథం నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ రూ.2.01,116 విరాళం అందజేశారు. ఆ నగదును ఆలయం చైర్మన్ నారపుశెట్టి శివకు అందజేశారు









రథసప్తమి ఉత్సవాన్ని జయప్రదం చేయాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ, పక్కన సబ్ కలెక్టర్ మాధవన్, డీఎస్పీ కిశోర్‌కుమార్

మార్కాపురం టౌన్: మార్కాపురం తిరుమలలో ఈ నెల 28న జరిగే రథసప్తమి ఉత్సవాలు జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి కోరారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ తదితర అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. భూదేవి, శ్రీదేవి సమేత చెన్నకేశవ స్వామి వారు ఆ రోజున సప్త వాహనాలపై భక్తులకు దర్శనమివ్వనున్నారని, వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు వస్తున్న దృష్ట్యా ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. సబ్ కలెక్టర్ సేతు మాధవన్, డీఎస్పీ కిశోర్‌కుమార్, చైర్మన్ కేశవరావు, ఈవో శ్రీనివాసరెడ్డి, సీఐ భీమానాయక్, రథసప్తమి నిర్వాహణ కమిటీ చైర్మన్ కాశీవిశ్వనాథం, దర్మకర్తలు అర్జునరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

సజ్జలను కలిసిన డాక్టర్ కనకదుర్గ


సజ్జలను సన్మానిస్తున్న డాక్టర్ కనకదుర్గ

మార్కాపురం: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తాడేపల్లిలోని వారి కార్యాలయాల్లో శ్రీశైలం దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ ఆర్.చక్రపాణిరెడ్డి, సభ్యురాలు, మున్సిపల్ కౌన్సిలర్ డాక్టర్ కనకదుర్గ కలిసి సన్మానించారు. శ్రీశైలం దేవస్థానం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌ను మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపినట్లు డాక్టర్ కనకదుర్గ తెలిపారు. ఈమె వెంట సభ్యులు మధుసూదన్‌రెడ్డి, రామేశ్వరి, లక్ష్మీసావిత్రి ఉన్నారు.

రాజారమేష్ సేవలు మరువలేనివి


అధికారుల నుంచి సన్మానం అందుకుంటున్న రాజారమేష్ ప్రేమ్‌కుమార్, చైతన్య దంపతులు

గిద్దలూరు రూరల్: నీతికి నిజాయితీకి మారు పేరుగా మంచి గుర్తింపు తెచ్చుకున్న తహసీల్దార్ ఎం.రాజారమేష్ ప్రేమ్‌కుమార్ సేవలు మరువలేనివని నియోజకవర్గం ప్రత్యేకాధికారి రామసుబ్బయ్య అన్నారు. తహసీల్దార్ రాజారమేష్ ప్రేమ్‌కుమార్ డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతిపై వెళ్తున్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రాజారమేష్ ప్రేమ్‌కుమార్, అడ్వకేట్ చైతన్య దంపతులకు అధికారులు వీడ్కోలు సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. పలువురు అధికారులు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో ఎటువంటి మచ్చలేకుండా తన విధి నిర్వహణలో ముందకు సాగుతూ పదోన్నతి పొందిన రాజారమేష్ ప్రేమ్‌కుమార్ ప్రతి ఉద్యోగికి ఆదర్శమని కొనియాడారు. కమిషనర్ వై.రామకృష్ణయ్య, ఎంపీడీఓ ఆకుల రంగనాయకులు, ఎంఈఓ నరసింహారావు, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాదరావు, రిటైర్డ్ ఉద్యోగులల సంఘ అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి, వీఆర్‌ఓల సంఘ అధ్యక్షుడు వైపీ రంగయ్య, అంజి పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు అందించాలి

దొనకొండ: రాష్ట్ర ప్రభుత్వం అర్హులకు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని, వాటిని అర్హులైన వారికి దరి చేర్చి మంచి పేరు తెచ్చుకోవాలని ఎంపీపీ బొరిగొర్ల ఉషా మురళి కోరారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం సచివాలయం సిబ్బంది, వలంటీర్లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగినపూడి, రామాపురం, పోలేపల్లి, చందవరం, గంగదేవిపల్లి సచివాలయ సిబ్బంది, వలంటీర్లు సమావేశంలో పాల్గొన్నారు. ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, జెడ్పీటీసీ ఎం.సుధాకర్ పాల్గొన్నారు.

దారి సమస్యను పరిష్కరించాలి

దొనకొండ: దళిత, దళిత క్రైస్తవుల దీర్ఘకాలిక పంచాయతీ దారి సమస్యను పరిష్కరించాలని సీఎస్ఐ చర్చి సెక్రటరీ బుక్కారపు జయరాజ్ కోరారు. స్థానిక ఓబ్బాపురం సీఎస్ఐ చర్చి నుంచి ప్రభాకర్ ఇంటి వరకు రైల్వే ప్రహరీ వెంబడి పంచాయతీ దారిని కొందరు ఆక్రమించి చర్చికి, ఇళ్లకు వెళ్లేందుకు మార్గం లేకుండా చేశారని, ఈ విషయాన్ని 2019 నుంచి పంచాయతీ, మండల, జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తమకు న్యాయం జరగలేదని చర్చ్ సంఘస్తులు విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారులు పరిశీలించి ఆక్రమణలు తొలగించి పంచాయతీ దారిని ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యను పంచాయతీ అధికారులు పరిష్కరించాలని తహసీల్దార్ వివరణ ఇచ్చారు.



